:: "సుందరకాండ పఠనం" - శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: (17.04.2021)

**01.** పల్లవి : కలిగెనిదె నాకు కైవల్యము ।
తొలుత నెవ్వరికి దొరకనిది ॥ ॥ కలిగెనిదె ॥

**02.** చరణం : జయ పురుషోత్తమ జయ పీతాంబర ।
జయ జయ కరుణా జలనిధి ।
దయ యెఱంగనే ధర్మము నెఱగనా ।
క్రియ ఇది నీ దివ్య కీర్తనమే ॥ ॥ కలిగెనిదె ॥

**03.** చరణం : శరణము గోవింద శరణము కేశవ ।
శరణు శరణు శ్రీ జనార్దన ।
పరమ మెరంగను భక్తి యెరంగను ।
నిరతము నాగతి నీ దాస్యమే ॥ ॥ కలిగెనిదె ॥

**04.** చరణం : నమో నారాయణ నమో లక్ష్మీ పతి ।
నమో పుండరీక నయనా ।
అమిత శ్రీ వేంకటాధిప ఇదె నా ।
క్రమమెల్లను నీ కైంకర్యమే ॥ ॥ కలిగెనిదె ॥

\- - -